క్లుప్తంగా

నేడు సుబ్రహ్మణ్య షష్ఠి



మాట్లాడుతున్న అయిత రాములు

భువనగిరి : శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు అన్నారు. శుక్రవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20న పల్లివేట ఉత్సవం, 21న పంబా అరట్టు మహోత్సవం, 25, 26 తేదీల్లో స్థాపిత దేవత హోమాలు, 27న 1246 కళశాలతో సహస్ర అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, దిడ్డి సత్యం, ప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాదవ్, ఉపాధ్యక్షుడు చింత రవి, బుచ్చిరెడ్డి, సభ్యులు సోమన్న, లక్ష్మయ్య శ్రీనివాస్, నరేందర్ పాల్గొన్నారు.

నరికివేసిన చెట్ల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల–రహీంఖాన్‌పేట ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన గ్రామస్తుల సమాచారం మేరకు ఎలాంటి అనుమతి లేకుండా నరికివేసిన చెట్లను తహసీల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు ఆర్‌ఐ మల్లిఖార్జునరావు, మండల సర్వేయర్ స్వప్న శుక్రవారం పరిశీలించారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారికి నివేదిక ఇవ్వనున్నట్లు ఆర్‌ఐ, సర్వేయర్ తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మెహర్‌నగర్‌లో శుక్రవారం హైదరాబాద్‌లోని శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, సురేఖ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు కంప్యూటరైజ్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఉమామహేశ్వర్, సిల్వేరు బాలనర్సింహ, పంచాయతీ కార్యదర్శి మాధురి, సిబ్బంది శంకరయ్య, జయశంకర్, రాసూరి మల్లేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

యాదగిరిగుట్ట: పట్టణంలోని యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజుల, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాంబాబు, వైద్యులు ప్రశాంత్, కవిత, ఫార్మసిస్టు సంగీత, ఏఎన్‌ఎం అనిత పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలి

మోత్కూరు : పాడి రైతులకు ప్రతి నెల పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలం పనకబండ గ్రామంలోని పాల కేంద్రం వద్ద పాడి రైతులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతి నెల పాల బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండు నెలల నుంచి పాడి రైతులకు బిల్లులు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ లోతుకుంట మచ్చగిరి, లోతుకుంట అనిల్, బత్తిని మహేష్, పొన్నెబోయిన మచ్చగిరి, పొన్నబోయిన నరసయ్య, బత్తిని మల్లేష్, బొటిక నర్సింహ్మ, బత్తిని జయరాములు, రాంపాక నర్సింహ్మ, పొల్లపెల్లి అంజయ్య, ఒర్సు శ్రీను, లోతుకుంట నరసయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణ కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. , భువనగిరి బస్టాండ్‌లో స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప మాజీ కౌన్సిలర్ మంజుల, మండల అధ్యక్షురాలు రజిత, స్వాతి, పద్మ మంజుల, కళ్యాణి, లక్ష్మి, బాలేశ్వరి, బాలమని, కవిత, మంగమ్మ, శిరీష పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, ఎండీ జమీరొద్దిన్, గోదాసు పృద్వీరాజ్, ఎండీ అక్రం,మోటె రమేష్, శివ, కోట సుధాకర్, ప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కోలా నరసింహారావుకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.41 వేల చెక్కును మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఆకవరం లక్ష్మణాచారి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తెప్పాల రాయప్ప, మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ సాజిత్, గుండు యాదగిరి, ఎలుగు కోటిలింగం, వల్లపు వెంకన్న, నారమల్ల రవి, దేశపాక నాగేష్, ఎలుగు సత్యనారాయణ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మోత్కూరు : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురుమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

● ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ అసమానతలు లేని సమాజం కోసం పాటు పడ్డారని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, కుచిమల్ల నాగేష్, సాయిని యాదగిరి, పల్లెర్ల రాం చెంద్రొ, మామిండ్ల రత్నయ్య, పెరుమాండ్ల యాదగిరి, రాపోలు పవన్ కుమార్, జోగు అంజయ్య, కిష్టఫర్, శీలం స్వామి, కాశమల్ల శేఖర్,జక్క స్వామీ, మల్లమ్మ పాల్గొన్నారు.

దార్శనికుడు బీఆర్ అంబేద్కర్

మోత్కూరు : సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతాయిగడ్డలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మందుల సామేల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, దళిత సంఘాల నాయకులు చేడె చంద్రయ్య, పల్లె భిక్షం, మెంట నగేష్, కూరెళ్ల శ్రీరాములు, మందుల సురేష్, మెంట సురేష్, కోల రాములు, మెంట భిక్షం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, రాచకొండ బాలరాజు, బద్దం నాగార్జున్‌రెడ్డి, బయ్యని రాజు, అన్నెపు పద్మ, కురుమిల్ల ప్రమీల పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

అడ్డగూడూరు : అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాల ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఇటికాల చిరంజీవి, గూడెపు పాండు, పవన్ , బోనాల నరేందర్, సురేష్, యాట సంధ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, సంఘం గౌరవ అధ్యక్షుడు కరగల్ల కుమార్, చెరుకు వెంకటేశ్, పెద్దల శ్రీను, కుక్క బాలస్వామి, కొమ్ము లక్ష్మణ్, గుర్రు దానయ్య, పోతగల్ల దానయ్య, కుక్క బాలనర్సింహ, రవి, నల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం వివధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేశం , చింతకింది మురళి, అడెపు బాలస్వామి, మోర్గాల రమణారెడ్డి, పత్తి వెంకటేష్, సంపత్, సరాబ్ సంతోష్, దుర్గేష్, ఆలేటి అజయ్, కొనపురం నాగరాజు, ఫయాజ్, చంద్రశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, నాయకులు దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, పాలకూర్ల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, అశోక్, బోయ సంజీవ, అంజిరెడ్డి, అయిలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మా, బోయ దేవేందర్, ఎంఏ.ఖయ్యూం, నర్సింహ , అచ్చయ్య, నర్సింహ్మా, శ్రీనివాస్, భార్గవ్, రమేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో..

పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, ప్రతినిధులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, రాపోలు వేణు, తాడూరి పరమేష్, వాకిటి నర్సింహ్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, జక్కర్తి శేఖర్, ఖయ్యూంపాష పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ రామచంద్రం, బోయ లింగస్వామి, వెంకటేశం, చింతల సాయిలు, ఇందిరసంజీవ, నర్సింహ, శంకర్, లింగస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో..

దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బోదుల నర్సింహ, ఆరుట్ల యాదయ్య, ఊదరి యాదయ్య, గంగరాములు, సుదర్శన్, సాయిలు, శంకరయ్య, రామచంద్రం, నరేష్, స్వామి, పరమేష్, భాస్కర్, రాములు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్, జిల్లా నాయకులు బూడిద జానీ, మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు గోపి నాగరాజు, బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు ఆవుల సాయి, ముక్కెర్ల సతీష్‌యాదవ్, ఎరుకల హేమేందర్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, కలకోటి రాజగోపాల్, ప్రభాకర్‌రెడ్డి, భాగ్యశ్రీ, అండాలు, శ్రీలత, సుధారాణి, మౌనిక పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. నీర్నెముల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్ మాజీసర్పంచ్ బోయిని ఆనంద్,నోముల యాదగిరి, నోముల ప్రవీన్, పెరుమాండ్ల నవీన్, బోయిని మల్లేష్, నోముల నర్సింహ, చిప్పలపల్లి ముత్తయ్య, సైదులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం, చిమిర్యాల గ్రామాల్లో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు కార్యక్రమాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కట్ట గాలిబ్ రోషన్, దరణీ సాయిలు, గుండమల్ల మల్లేష్, రమేష్, సతీష్‌కుమార్, రామస్వామి, బాలకృష్ణ, స్వామి, కృష్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



ఆలేరురూరల్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



చౌటుప్పల్ : లింగోజిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరిటౌన్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు



భువనగిరిటౌన్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐ రమేష్, నాయకులు



మోటకొండూర్: గురుకుల పాఠశాలలో..



రామన్నపేట: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు



చౌటుప్పల్ : కోర్టు ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షుడిగా పులిచింతల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పంతంగి రవీందర్, ఉపాధ్యక్షులుగా శ్రీ దేవి, రాందాస్, కోశాధికారిగా మల్లేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంగు వనిత, జిల్లా కార్యదర్శి రాజ్‌గోపాల్, మెతుకు సైదులు,మురళీ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మోటకొండూర్: బీబీనగర్‌లో ఈ నెల 8న నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా మహా సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి రాజగోపాల్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు వడ్డెపల్లి సుదర్శన్, వెంకటేశ్వర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఫరూక్, ప్రభాకర్‌రెడ్డి, విశ్వరూపం, భాగ్యలక్ష్మి, అండాలు, సుధారాణి, రాజశేఖర్, రమేష్, శ్రీలత పాల్గొన్నారు.

ఆరుతడి పంటలకు సేంద్రియ ఎరువులు వాడాలి

యాదగిరిగుట్ట రూరల్: ఆరుతడి పంటలకు డీఏపీకి బదులుగా ఆర్గానిక్ ఎరువులు వాడాలని ఏడీఏ శాంతినిర్మల అన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ఫర్టిలైజర్ డివిజన్ డీలర్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు.సమావేశంలో మండల వ్యవసాయాధికారిణి సుధారాణి, ఏఈఓ విరణ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలి

వలిగొండ: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 10న నిర్వహించనున్న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ కోరారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గర్దాసు నరసింహ, పారుపల్లి నరసింహ, దొంత శంకరయ్య, రాపోలు ఆంజనేయులు, బోడ ఈశ్వర్, కుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు

భువనగిరిటౌన్: తమ సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు కోరారు. ఈమేరకు శుక్రవారం వారు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 10 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్‌లోని వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం

యాదగిరిగుట్ట: సీపీఎస్ రద్దు కోసం ఎంతటి పోరాటానికై నా సిద్ధమని ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో జాక్టో చైర్మన్ జి.సదానందంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యాపక, ఆచార్య సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ, ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్‌టీలకు కనీస వేతన స్కేల్ వర్తింప చేయాలన్నారు. సత్వరమే సర్వీస్ రూల్స్ రూపొందించి నిలిచిపోయిన ప్రమోషన్ చానల్, డిప్యూటీ ఈఓ, ఎంఈఓ, డైట్ లెక్చరల్స్, జూనియర్ లెక్చరల్స్ ఖాళీల పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. అంతకుముందు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సెక్రటరీ జనరల్ కృష్ణుడు, పీఆర్‌టీయూ రాష్ట జనరల్ సెక్రటరీ ఎండీ అబ్దుల్లా, టీజీ హెచ్ఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ హేమచంద్రుడు, దానయ్య, రాధకృష్ణ, పార్థసారథి, రమేష్, నగేష్‌యాదవ్ తదితరులున్నారు.



యాదగిరిగుట్టలో ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పూల రవీందర్, నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ఆత్మకూరు(ఎం) : యునిఫాం పంపిణీ చేస్తున్న సీడీపీఓ జోత్స్న

ఆత్మకూరు(ఎం): అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ జోత్స్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు యునిఫాం పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పిల్లలకు, గర్భిణులకు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పోషక పదార్థాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వాణి, అంగన్‌వాడి టీచర్లు ధనలక్ష్మి, అండాలు, గౌరమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం రామన్నపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని వెంకటరమణ తనిఖీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాపోలు సునీత,ఆయా పుష్పమ్మ పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

గుండాల: మండలంలోని గంగాపురం, తుర్కలశాపురం గ్రామాలతోపాటు గుండాల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు శుక్రవారం యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఎండీ షమీమ్ మాట్లాడుతూ.. పూర్వ ప్రాథమిక విద్య టైమ్ టేబుల్ ప్రకా రం నిర్వహించడం ద్వారా చిన్నారులు అభివృద్ధి చెందుతారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత, ప్రధానోపాధ్యాయురాలు స్వప్నలత, సంధ్య పాల్గొన్నారు.

మహ్మద్ సమీర్‌కు సన్మానం

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియామకమైన మోత్కూరు పట్టణానికి చెందిన మహ్మద్ సమీర్‌ను ముస్లిం మైనార్టీ సోదరులు మజీద్-ఎ-నూర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజీద్-ఎ-నూర్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, కమిటీ సభ్యులు ఎండీ.మునీరుద్దీన్, ఖలీల్, అమీర్, అబ్బాస్, జానిపాషా, సలాం, బాబు, హనీఫ్, అలీమోద్దిన్, సలీం, ఇస్మాయిల్, సబీల్, యూసుఫ్, హమేద్ పాషా పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామంలో సీపీ ఎం జిల్లా మహాసభల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, నాయకులు ఎలిమినేటి రామకృష్ణారెడ్డి, రవి, ఉడుత నర్సింహ్మా,రాంచందర్, రాములు, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ సర్పంచ్ సస్పెన్షన్

అడ్డగూడూరు: మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అల్లె యేసురత్నం కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తుండడంతో అతడిని గ్రామ శాఖ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుషిపాక చెన్నయ్య, నాయకులు తునికేసి వెంకట్‌రెడ్డి, తీగల మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, అంబటి రమేష్, దబ్బేటి లింగయ్య, వెంకన్న, బీసు అఖిల్, శ్యామల, యాదగిరి, ఓర్సు ఎల్లయ్య పాల్గొన్నారు.

06ఏఎల్ఆర్802: మాసాయిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపికై న విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోల సాయికృష్ణ, బోదాస్ గణేష్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో నిర్వహించిన 17 సంవత్సరాల లోపు క్రికెట్ క్రీడా విభాగంలో వీరిద్దరూ ఉత్తమ ప్రతిభ చాటారు. వీరిని శుక్రవారం ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ అభినందించారు.

కొనసాగుతున్న దీక్షలు

భువనగిరిటౌన్: ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి, అర్హులకు భూమి, ఇల్లు ఇచ్చే విషయంలో ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ, విద్య, వైద్యం, ఉపాధి సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం కొనసాగాయి. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ మా ట్లాడుతూ.. విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి రిప్రెసెంటేషన్ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. దీక్షలకు సామాజికవేత్తలు బ ట్టు రాంచంద్రయ్య, వెంకటేష్, కర్తల శ్రీను, బర్రె సుదర్శన్, రవివర్ధన్, మెడి కోటేష్, రాజేష్ నాయక్, రాజు నాయక్, భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్, శేఖర్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కొత్త నర్సింహ స్వామి, సాయిని యాదగిరి, లింగస్వామి, మహేష్, శ్రీకాంత్, అశోక్, శాంతికుమార్, నరేందర్ పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమ సేవలు అభినందనీయం

భూదాన్‌పోచంపల్లి : ప్రజా శ్రేయస్సు కోసం దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో దివీస్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్‌ప్లాంట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేష్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు కుక్క దానయ్య, మద్ది అనంతరెడ్డి, నాయకులు కొట్టం కరుణాకర్‌రెడ్డి, దారెడ్డి వేణురెడ్డి, కుక్క కుమార్, వేముల పాండు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గ్యార సందీప్, ఇనుకల జయసూర్య, బంటు గణేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.



వాటర్‌ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

దివీస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

వలిగొండ: మండలంలోని గొల్లెపెల్లి, నెమిలకాల్వ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం చౌటుప్పల్లోని దివీస్ ల్యాబొరేటరీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, జ్యోతి, దివీస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి విద్యయే పునాది



విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రామన్నపేట: దేశాభివృద్ధితోపాటు వ్యక్తిత్వ వికాసానికి విద్యయే పునాది అని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ రేపాల మదన్‌మోహన్ అన్నారు. శుక్రవారం రామన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం ఇంద్రాసేనారెడ్డి, కార్యదర్శి బోయ గాలయ్య, కోశాధికారి వనకంటి భాస్కర్‌రావు, యాపాల కృష్ణారెడ్డి, ఆమంచి రాజలింగం, సిరిగిరెడ్డి సంజీవరెడ్డి, బొడ్డు వెంకటేశం, ప్రధానోపాధ్యాయుడు హనుమంతు, ఉపాధ్యాయులు భద్రయ్య, రాజన్‌బాబు, జ్యోతి, సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్‌ను కలిసిన ధర్మారెడ్డిగూడెం వాసులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని ధర్మారెడ్డిగూడెం వాసులు శుక్రవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిశారు. శ్రీకృష్ణ కంచు విగ్రహాన్ని బహూకరించారు. ధర్మారెడ్డిగూడెం గ్రామానికి రావాని కోరారు. కార్యక్రమంలో వడ్డే ఉపేందర్, చిర శ్రీకాంత్, గ్యాదరి సిద్దులు ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

భువనగిరి : పట్టణ కేంద్రంలోని శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాదవ్, సభ్యులు రుషికేష్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు రమేష్, చంద్రశేఖర్, గురుస్వాములు రాజీవ్‌నబూద్రి, దిడ్డి సత్యం పాల్గొన్నారు.



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు